క్లుప్తంగా

ఉచిత నవోదయ ఎంట్రెన్స్ టెస్ట్ కోచింగ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించే నవోదయ ఎంట్రన్స్‌కు హాజరయ్యే విద్యార్థులకు జటాధర ఎడ్యుకేషన్ టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ఉచితంగా ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తుంది. కేవలం రూ.200లతో రిజిస్ట్రేషన్ చేయించుకుంటే సెప్టెంబర్ నుంచి జనవరి వరకు ఉచితంగా కోచింగ్ పొందవచ్చని నిర్వాహకులు ప్రకటించారు. ఇప్పటికే రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని ఆ సంస్థ డైరెక్టర్ వీణరాణి తెలిపారు. మరిన్ని వివరాలకు వాట్సప్ నెంబరు 9642215228.

గణేష్ ఉత్సవ సమితి కో- కన్వీనర్ల నియామకం


సురేష్‌యాదవ్


నర్సింగరావు

నల్లకుంట: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నియోజకవర్గం కో- కన్వీనర్లుగా నల్లకుంటకు చెందిన భువనగిరి సురేష్‌యాదవ్, ఎస్. నర్సింగరావులు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ గంధమల్ల ఆనంద్ గౌడ్ వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలు గణేష్ నవరాత్రి ఉత్సవాలను సుహృద్భావ వాతావరణలో నిర్వహించుకునేలా తమవంతు కృషి చేస్తామన్నారు.

నియామకం


కిషోర్‌కుమార్

ముషీరాబాద్: రాష్ట్ర వ్యాయామ విద్య, ఉపాధ్యాయ సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పులి కిషోర్‌కుమార్ ఎన్నికయ్యారు. శనివారం ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ వ్యాయామ విద్య, ఉపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశం శ్రీనునాయక్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు విజయసాగర్, రాష్ట్ర కోశాధికారి పాపన్న, నాగరాజుగౌడ్‌లు హాజరై హైదరాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ రఫీక్, కోశాధికారిగా నవీన్‌నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కిషోర్‌కుమార్ మాట్లాడుతూ.. జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను రాష్ట్ర, జాతీయస్థాయిలో ఉత్తమ క్రీడాకారులుగా రూపుదిద్దేందుకు, వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు.

పేదల దహన సంస్కారాలకు ఎమ్మెల్యే చేయూత


నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

కాచిగూడ: హారాస్‌పెంట హిందూ శ్మశానవాటికలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రతినెల నియోజకవర్గ పరిధిలోని నిరుపేదల దహన సంస్కారాలను సొంత ఖర్చులతో చేయిస్తున్న విషయం తెలిసిందే. ఆగస్టు నెలలో 29 మంది మృతులకు అంత్యక్రియలు నిర్వహించి రూ.1,30,500లను శనివారం హిందూ శ్మశాన వాటిక మేనేజర్ కుమార్‌కు అందజేశారు. గత 4 ఏళ్ల నుంచి ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఇప్పటిదాకా 1100లకు పైగా దహన సంస్కారాలను జరిపించి రూ.49.50 లక్షల సొంత నిధులను అందజేశారు.

సీసీరోడ్డు ప్యాచ్‌వర్క్స్


ప్యాచ్‌వర్క్స్ చేపడుతున్న కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్

కాచిగూడ: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రోడ్లన్ని గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెప్పల్‌బజార్‌లో గుంతలమయంగా మారిన సీసీరోడ్లపై ప్యాచ్ వర్క్స్ పనులను శనివారం కాచిగూడ కార్పొరేటర్ కన్నెఉమారమేష్‌యాదవ్ జీహెచ్ఎంసీ సిబ్బంది చేయించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక బస్తీల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజాసమస్యలను పరిష్కరించేలా తనవంతు కృషి చేస్తానన్నారు. బీజేపీ నేతలు మల్లికార్జున్, బీమ్‌రాజ్, ఆర్.సంతోష్, ఎస్.రవియాదవ్, ఓంప్రకాష్, జగ్గు, సాయిబాబా, దినేష్‌బాయి తదితరులున్నారు.

ప్రభుత్వ ఫార్మసిస్టుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ ఫార్మసిస్టుల అసోసియేషన్ డిమాండ్


నూతన కార్యవర్గసభ్యులతో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌గౌడ్

నల్లకుంట: వైద్య, ఆరోగ్యశాఖలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమైందని, అలాంటి ఫార్మసిస్టులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని తెలంగాణ ప్రభుత్వ ఫార్మసిస్ట్ అసోసియేషన్ (టీజీపీఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుదర్శన్‌గౌడ్ అన్నారు. సీఎం కేసీఆర్, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి స్పందించి ఫార్మసిస్టుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టీజీపీఏ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్ అధ్యక్షతన శనివారం నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి ఆడిటోరియంలో తెలంగాణ ఫార్మసిస్ట్స్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. దీనికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. ఫార్మసిస్టుల సేవలను గుర్తించి ప్రభుత్వ వైద్యులతో సమానంగా వేతనాలు చెల్లించడంతో పాటు పదోన్నతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఫార్మసిస్టుల సేవలను గుర్తించి ఫార్మసీ ఆఫీసర్లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. డీఎంఈ, డీవీవీపీ, డీహెచ్ పరిధిలో పని చేస్తున్న ఫార్మసిస్టుల సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందకట్ల శరత్‌బాబు, నాయకులు రాబర్ట్ బ్రూస్, ఎండీ.అబ్దుల్లా, వెంకట్ శ్రీధర్‌రెడ్డి, ఎండీ.ముంతాజ్ అహ్మద్, ఉదయ్‌ప్రసాద్, పద్మజ, లావణ్య, గ్లోరీ సదయ్య, రామ్‌చందర్, శ్రీనివాస్, వినోదర్ తదితరులున్నారు.

టీజీపీఏ నూతన కార్యవర్గం..

టీజీపీఏ చీఫ్ అడ్వైజర్‌గా మహ్మద్ అబ్దుల్లా ఖాన్, సలహాదారుగా ఎండీ. ముతార్, గౌరవ అధ్యక్షుడు జి.వేణుగోపాల్‌రెడ్డి, అధ్యక్షుడిగా కందకట్ల సుదర్శన్‌గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ జాలిగామ అశోక్, ఉపాధ్యక్షులుగా ఉదయ్‌ప్రసాద్, ఎంఎల్. నాయక్, చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి సురేష్ కళ్యాణ్, జాయింట్ సెక్రటరీలుగా రామ్‌చందర్, ఎంఏ. ఖాన్, శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.రవికుమార్, కోశాధికారి యాదయ్య, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా అజయ్‌కుమార్, శ్రీనివాస్, ఆనంద్, లావణ్య, పద్మజ, యాదయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

'దళితబంధు' నిధులు విడుదల చేయాలి


మాట్లాడుతున్న గద్ద యాదయ్యమాదిగ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో దళితబంధు నిధులను వెంటనే విడుదల చేసి లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేయాలని తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గద్ద యాదయ్యమాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా దళితబంధుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రదర్శించడం లేదన్నారు. దళితుల ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ పథకానికి సరిపడ నిధులు విడుదల చేయడం లేదన్నారు. ఈ విషయమై ప్రభుత్వానికి గతంలో గుర్తుచేసినా.. పట్టించుకోలేదని, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మాదిగ మేధావుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, ఎంజీఎఫ్ జనరల్ సెక్రటరీ డాక్టర్ సదానియల్, మహా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎం.నర్సింగ్‌రావు, బంధు సొసైటీ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి, నల్లబాబు తదితరులున్నారు.

ఉద్యమ స్ఫూర్తి కాళోజీ


నివాళులర్పిస్తున్న ప్రసన్నారామ్మూర్తి

చిక్కడపల్లి: కాళోజీ నారాయణరావు తన రచనలతో ప్రజల్లో తెలంగాణ సాధన ఉద్యమస్ఫూర్తిని రగిలించారని హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైరపర్సన్ కె.ప్రసన్నరామ్మూర్తి అన్నారు. చిక్కడపల్లిలోని సిటీసెంట్రల్ లైబ్రరీలో శనివారం తెలంగాణ ఉద్యమస్ఫూర్తి రచయిత, కవి కాళోజీ నారాయరావు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ కాలం నుంచి ప్రజల్లో ఉద్యమస్ఫూర్తిని పెంచారని, అవినీతి, అన్యాయాన్ని ఎదిరించే గొప్ప దీశాలి, ప్రజాకవి కాళోజీ అని కొనియాడారు. లైబ్రరీ సిబ్బంది, పోటీపరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ ఆకస్మిక మృతి



చిక్కడపల్లి: నగరంలో ప్రసిద్ధి గాంచిన చిక్కడపల్లి వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయం చైర్మన్ మురళీప్రసాద్ (66) శనివారం తెల్లవారు జామున అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయనకు ఓ కుమార్తె, కుమారుడు సంతానం. కాగా గత కొంతకాలంగా అస్వస్థతకు గురైన ఆయన ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నారు. అప్పటి నుంచి కేవలం వివేక్‌నగర్‌లో ఉన్న తన నివాసానికే పరిమితమయ్యారు. ఈ క్రమంలో అనారోగ్యంతో ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతికి సంతాపంగా శనివారం ఆంజనేయస్వామి ఆలయాన్ని మూసివేశారు. భౌతికకాయాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్, నగర బీజేవైఎం మాజీ అధ్యక్షుడు వినయ్‌కుమార్, బీఆర్ఎస్ నేత జైసింహ, ఆలయ ఈవో దేవనాథం, లక్ష్మారెడ్డి, ముచ్చకుర్తి ప్రభాకర్, బుగ్గలలక్ష్మీపతి శర్మ, ఆచార్యులు, కాశీనాథ్, మోహన్‌రావు, రమణ నివాళులర్పించారు.

దళితుల్లో పెరుగుతున్న అభద్రతా భావం


కేవీపీఎస్ సదస్సులో మాట్లాడుతున్న స్కైలాబ్‌బాబు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దేశంలో బీజేపీ అనుసరిస్తున్న విధానాలతో దళితుల్లో అభద్రతా భావం పెరిగిందని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు ఆరోపించారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేవీపీఎస్ రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో దళిత, గిరిజనులకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం ఉద్యమించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఢిల్లీ, కేరళ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల తరహాలో 300 యూనిట్స్‌కు పైగా ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ, ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్, రాధాకృష్ణ, సహాయ కార్యదర్శి సురేష్, కోటగోపి తదితరులున్నారు.

'వందరోజుల్లో వర్గీకరణ చేస్తామని మోసం'



చిక్కడపల్లి: బీజేపీ అధికారంలోకి రాగానే వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన ప్రభుత్వం నేటికి వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేసిందని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (టీఎంహెచ్‌డీ) వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనరాజ్‌మాదిగ అన్నారు. శనివారం గాంధీనగర్ జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వర్గీకరణ చేయకపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. మాదిగ హక్కుల జాతీయ అధ్యక్షుడు వేముల బలరాం, రాష్ట్ర అధ్యక్షుడు మల్లేష్ మాదిగ, కందుల సాయినాథ్, యాకయ్య, లింగయ్య, నర్సయ్య, కె.రవి, శ్యామూల్, శ్రీనివాస్, బాలమల్లేష్ తదితరులున్నారు.

దివ్యాంగుల కమిషన్‌ను ఏర్పాటు చేయాలి


ఎన్‌పీఆర్‌డీ సదస్సులో మాట్లాడుతున్న ఎండీ అబ్బాస్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల అభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ఆవాస్ రాష్ట్ర కార్యదర్శి ఎండి అబ్బాస్ డిమాండ్‌చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర సదస్సులో అబ్బాస్ మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఇలాంటి చర్యలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి కార్యదర్శి ఎం.అడవయ్య, కోశాధికారి ఆర్.వెంకటేష్, ఉపాధ్యక్షులు రాజు, యశోధ, బసవరాజు, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ కార్యదర్శికి పితృవియోగం

నల్లకుంట: తిలక్‌నగర్‌లో నివాసం ఉండే టీపీసీసీ కార్యదర్శి ఎస్.అజయ్‌కుమార్ తండ్రి ఎస్. ప్రదీప్‌కుమార్ (89) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. దీంతో నల్లకుంటలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఆయన మరణవార్త తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నేడు అంబర్‌పేట శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

పరామర్శ


సుబ్బారాయిడును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

అంబర్‌పేట: అనారోగ్యంతో బాధపడుతున్న మాల మహానాడు జాతీయ నాయకులు సుబ్బారాయుడును ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పరామర్శించారు. శనివారం బాగ్అంబర్‌పేట మల్లికార్జున్‌నగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

నేటి నుంచి ఆత్మహత్యల నివారణపై అవగాహన

చిక్కడపల్లి: ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో వారం రోజులపాటు ఉచిత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్, సభ్యులు కృష్ణవేణి ప్రకటించారు. ఆత్మహత్యల వల్ల ప్రజలు అధికంగా చనిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. 10 నుంచి 29 ఏళ్లున్న వారే చనిపోతున్నారన్నారు. 93900 44031, 93900 44040.

చంద్రయాన్ -3 వైజ్ఞానిక ప్రదర్శన


ప్రదర్శనను తిలకిస్తున్న వీరేందర్

చిక్కడపల్లి: ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించి విజయవంతంగా సాగిన చంద్రయాన్ -3 అంశాన్ని తీసుకుని విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. శనివారం అశోక్‌నగర్‌లోని గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు కాస్మిక్ జర్నీ ఆఫ్ చంద్రయాన్-3 పేరిట నిర్వహించిన ప్రదర్శనను ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ వీరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శాటిలైట్ కమ్యూనికేషన్, చంద్రయాన్-3 రాకెట్, మంగళయాన్, వేస్ట్ వాటర్ ప్యూరిఫయర్, డ్రిప్ ఇరిగేషన్ మొదలైన ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించి నగదు బహుమతి అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శాంత, ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు.

బీసీ మహిళలకు 50 శాతం వాటా ఉండాల్సిందే !

ముషీరాబాద్: కేంద్ర ప్రభుత్వం తీసుకోబోతున్న మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం వాటా, కోటా లేకుంటే ఆ బిల్లును వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ స్పష్టం చేశారు. ఇప్పటికే జనగణనలో బీసీ గణన చేసి జనాభా దామాషా ప్రకారం.. అన్ని రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచి ఆర్టికల్ 340కు సార్థకత తీసుకురావాలన్నారు. తమ డిమాండ్ల సాధనకు ఈనెల 12న ఇందిరాపార్కు వద్ద నిరాహార దీక్ష చేపడతామని ప్రకటించారు. నీల వెంకటేష్, రాజేందర్, సుధాకర్, అనంతయ్య, మహేందర్‌గౌడ్ తదితరులున్నారు.

చిన్నారుల సందడి

అంబర్‌పేట: అంబర్‌పేట డివిజన్ ప్రేమ్‌నగర్‌లోని హైమావతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు ప్రత్యేకంగా నిర్వహించుకున్నారు. శనివారం కృష్ణుడి వేషాధారణలో చిన్నారులు సందడి చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ నిరంజన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గంగపుత్రులకు రాజకీయ అవకాశాలు కల్పించాలి


గంగపుత్ర చైతన్య సమితి సదస్సులో అభివాదం చేస్తున్న నాయకులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్రంలో గంగపుత్రులకు రాజకీయంగా అవకాశం కల్పించాలని గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు మంగిలిపల్లి శంకర్ వివిధ పార్టీలను డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గంగపుత్ర చైతన్య సమితి ఆధ్వర్యంలో రాజకీయ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంగపుత్రులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని ఏ పార్టీ నుంచి పోటీచేసినా ఒకరికొకరు సహకరించుకోవాలన్నారు. బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ మాట్లాడుతూ.. గంగపుత్రులను బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకోవడంతో పాటు రాజకీయంగా మంచి అవకాశాలు కల్పిస్తుందన్నారు. ప్రధాన కార్యదర్శి కె.నర్సింగ్, మెట్టు సాయికుమార్, అంసోలు లక్ష్మణ్, ఎం.శ్యామ్‌సుందర్, సింగారం రవీందర్, కావూరి వెంకటేష్, గడ్డం సాయి, పూస సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న ఓబీసీ మోర్చా నగర సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు వినోద్

కాచిగూడ: దేశంలోని పేద ప్రజలు, కులవృత్తుల సంక్షేమం, అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు వినోద్‌యాదవ్ అన్నారు. శనివారం కాచిగూడలోని జిల్లా ఓబీసీ మోర్చా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. విశ్వకర్మ కులవృత్తుల వారి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విశ్వకర్మ సంక్షేమంపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించేలా పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సూచించారు. పార్టీ ఓబీసీ నేతలు రమేష్, ప్రణయ్‌సింగ్, వెంకటేష్, ఎంబీ.కిషోర్‌కుమార్, పులి నారాయణ, ఎస్.వెంకటస్వామిగౌడ్ ఉన్నారు.

సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్‌ను ఏర్పాటు చేయాలి

కాచిగూడ: కేంద్రం ఈనెల 18 నుంచి నిర్వహిస్తున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో దక్షిణాదిలో సుప్రీంకోర్టు రీజినల్ బెంచ్‌ను ఏర్పాటు చేస్తూ.. ప్రత్యేక బిల్లును ప్రవేశ పెట్టాలని దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు సుధానాగేందర్, ఉపాధ్యక్షుడు ఎం.రాజ్‌కుమార్, కార్యదర్శి కవలిక, సంయుక్త కార్యదర్శి సంతోష్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బర్కత్‌పురలోని జేఏసీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. దక్షిణాదిన హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్‌ను ఏర్పాటు చేయాలని, గతంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ, లా కమీషన్లు సిఫార్సు చేశాయని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు రీజినల్ బెంచ్ ఏర్పాటుతో పేదలకు రవాణా భారం తగ్గుతుందన్నారు. దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణతో పాటు ఏపీ, తమిళనాడు, కర్ణాటక, గోవా, కేరళ రాష్ట్రాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి కేంద్ర న్యాయశాఖమంత్రి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పిస్తామన్నారు.

మహిళా సాధికారతపై ప్రచారం



ప్రచారం చేస్తున్న బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు

చిక్కడపల్లి: మహిళా సాధికారతపై చిక్కడపల్లి బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. శనివారం అవగాహన కలిగించేందుకు నిర్వహించిన కార్యక్రమంలో బ్రహ్మకుమారీ సంస్థ ప్రతినిధులతో పాటు నగర బీజేవైఎం మాజీ అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్ పాల్గొని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చక్కటి కుటుంబంలో బాధలు, సంతోషాలన్నింటినీ అనుకూలంగా మలిచి కుటుంబాభివృద్ధికి కష్టపడే ఒక జీవితంలో అన్ని ఒడిదుడులకు తట్టుకుని స్థిరంగా ఉండేలా స్త్రీని చైతన్య పరిచేందుకు కృషి చేయడం హర్షనీయమన్నారు. బ్రహ్మకుమారి సంస్థ సభ్యులు లక్ష్మి, హేమలత, నర్సింగ్‌రావు తదితరులున్నారు.

పూర్వవిద్యార్థుల గోల్డెన్ జూబ్లీ మీట్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్ ఇంజినీరింగ్ కాలేజీలో 50 ఏళ్ల (1973) క్రితం చదివిన పూర్వ విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ మీట్ ఉత్సాహంగా జరిగింది. శనివారం కళాశాల అసెంబ్లీ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరామ్ వెంకటేష్ అధ్యక్షత వహించగా వీసీ ప్రొ.రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాలేజీ అభివృద్ధిలో భాగస్వాములవుతామని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం పూర్వవిద్యార్థుల కుటుంబ సభ్యులతో కూడిన ఫొటోల సావనీర్‌ను ఆవిష్కరించారు. 1973 బ్యాచ్ ఇంజినీరింగ్ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో స్థిరపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో అలూమ్ని అధ్యక్షులు డాక్టర్ విజయ్‌కుమార్, పీజీ శాస్త్రీ, బుద్ధప్రసాద్ పాల్గొన్నారు.

బీజేపీ టికెట్‌కు కొనసాగుతున్న దరఖాస్తులు


ఎన్నికల కమిటీకి దరఖాస్తు చేసుకుంటున్న దశరథ లక్ష్మి


దరఖాస్తు చేసుకుంటున్న సూర్యనారాయణశర్మ


దరఖాస్తు చేసుకుంటున్న గుండగోని భరత్‌గౌడ్

కాచిగూడ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరపున పోటీచేసేందుకు అవకాశం కల్పించాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దశరథ లక్ష్మీ శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీ తరపున పోటీ చేసేందుకు మహిళలకు అవకాశం కల్పించాలని కోరారు. నగరంలోని ఏ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పార్టీ టికెట్టు కేటాయించినా. పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. రేణుకా ముదిరాజ్, తులసి, వసంత, శివాని, సంతోష్, శోభ, రజిని, గుడియారేణుక, యాదమ్మ, కల్పన, పార్వతి తదితరులున్నారు.

ముషీరాబాద్: అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున పోటీ చేసేందుకు తనకు టికెట్ కేటాయించాలని కోరుతూ.. బీజేపీ స్టేట్ కౌన్సిల్‌మెంబర్ గానుగపాటి సూర్యనారాయణశర్మ శనివారం దరఖాస్తు చేసుకున్నారు. అడిక్‌మెట్ డివిజన్ వీరాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రాంనగర్ చౌరస్తాలోని అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి మద్దతుదారులతో కలిసి ర్యాలీగా నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ కమిటీ సభ్యులైన రంగారెడ్డి, సుభాష్‌చందర్‌జీ, దాసరి మల్లేష్, ఆకుల విజయ్‌లను కలిసి దరఖాస్తును అందజేశారు. డివిజన్ అధ్యక్షుడు ఆర్.నరేష్, మాజీ అధ్యక్షుడు సాయికృష్ణయాదవ్, ఓబీసీ నాయకులు విన్నుముదిరాజ్, సీనియర్ నాయకులు శేషసాయి, వెంకటరామిరెడ్డి, సుబ్రహ్మణ్యం, విష్ణుశాస్త్రి, కౌడిన్యప్రసాద్, రఘు, గౌరీశంకర్, దర్శన్, దాసు, శోభా, కుమారి, శ్యామ్ తదితరులున్నారు.

ఒక్కరోజు సమయం ఉండటంతో..

◆ దరఖాస్తు స్వీకరణకు ఒకరోజు మిగిలి ఉందనే సమాచారంతో శనివారం నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో సీనియర్ బీజేపీ నాయకులు సత్యనారాయణమూర్తి, ముషీరాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ నవీన్‌గౌడ్, సికింద్రాబాద్ జిల్లా యువమోర్చా అధ్యక్షుడు మద్దూరి శివాజీ, రాష్ట్ర బీజేపీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు పార్థసారధి, జైపాల్‌రెడ్డి తదితరులు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో టికెట్‌కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు.

నేడు విజయలక్ష్మి దరఖాస్తు..?

హరియాణా గవర్నర్, మాజీ కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి చివరిరోజైన ఆదివారం ముషీరాబాద్ అసెంబ్లీ టికెట్ కోసం దరఖాస్తు చేయనున్నారు. ముషీరాబాద్ నుంచి ర్యాలీగా బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లనున్నట్లు సమాచారం.

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర యువమోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మహబూబ్‌నగర్ పార్టీ ఇన్‌చార్జి గుండగోని భరత్‌గౌడ్ దరఖాస్తును సమర్పించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పార్థసారధి సైతం ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోవడం విశేషం. పార్థసారధితో పాటు పలువురు సీనియర్ నాయకులు జైపాల్‌రెడ్డి తదితరులున్నారు.